

పరిగి : సయ్యద్‌మల్కాపూర్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



వికారాబాద్: దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి
- ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



పెద్దేముల్: మండల కేంద్రంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పరిగి, జనవరి 4 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం పరిగి మండలం సయ్యద్‌మల్కాపూర్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, జడ్పీటీసీ హరిప్రియ, మండల ప్రత్యేకాధికారి బాబు మోజెస్, సర్పంచ్ సయ్యద్ ఫాహీసుల్తానా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**పారదర్శకంగా పథకాల అమలు**

**దోమ :** మండలంలోని బ్రాహ్మణపల్లి, పెద్దతండా, గోన్యానాయక్‌తండా, మోత్కూర్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మోత్కూర్, గోన్యానాయక్‌తండాలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కార్యక్రమాలను ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ, వైస్ ఎంపీపీ మల్లేశం, ఎంపీడీవో జయరాం, సర్పంచ్ కేశవులు, ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కేఎస్ఆర్ ట్రస్టు అధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి, శాంతాకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**దళారీ వ్యవస్థ లేకుండా..**

**పెద్దేముల్ :** దళారుల వ్యవస్థకు తావు లేకుండా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోని ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు ఇందూరు, తట్టేపల్లి, అడికిచెర్ల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాల అమలు తీరుతో పాటు చేపట్టే అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యేను అధికారులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధారాసింగ్, వైస్ ఎంపీపీ మధులత, ఎమ్మార్వో కిషన్, ఎంపీడీవో లక్ష్మప్ప, ఆర్ఐ రాజారెడ్డి, సర్పంచులు విజయమ్మ, పద్మ, ఎంపీటీసీ అంబరయ్య, ఉపసర్పంచ్ శీను, నాయకులు ఎల్లారెడ్డి, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్‌కుమార్ గుప్తా, గోపాలకృష్ణ, జితేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఆనందం, నర్సింహులు, శోభమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు నజీర్, విద్యాసాగర్, నరేందర్, మొగులప్ప, సూపర్‌వైజర్ రాణి, రవిశంకర్, బుజ్జమ్మ, కిరణ్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, రాజు పాల్గొన్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

**వికారాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల అన్నారు. గురువారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 21, 24, 25, 26, 27వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని వారు నూతన రేషన్ కార్డు కోసం తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేశ్‌కుమార్, కౌన్సిలర్లు సురేశ్, కృష్ణారెడ్డి, కమిషనర్ జాకీర్ అహ్మద్, టీపీవో శ్రీధర్, ఏఈ రాయుడు, నాయకులు ప్రభాకర్, రాజు, ఫరూక్, హనుమంతు, సురేశ్, సుధాకర్, దీపు, సందీప్, రహీం, సుదీప్, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, నాగరాజు, రాకేశ్, నర్సింహులు, శ్యామ్, సంతోశ్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ధారూరు: తరిగోపులలో దరఖాస్తులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి మల్లేశం

**పేదలను ఆదుకొనే దిశగా..**

**కొడంగల్ :** పేదలను ఆదుకొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీల పథకాలను అమలు చేస్తున్నదని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులతో పాటు మండలంలోని చిట్లపల్లి, ఇందనూర్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరూ ఈ పథకాలను దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. చిట్లపల్లిలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి డీఆర్‌డీవో కృష్ణన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డితో పాటు ఎంపీడీవో పాండు, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీవో శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**దరఖాస్తు చేసుకోవాలి**

**బొంరాస్‌పేట :** ఆరు గ్యారెంటీల కోసం అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి కోరారు. గురువారం మండలంలోని బొంరాస్‌పేట మండలంలోని బొంరాస్‌పేట, చౌదర్‌పల్లి, రేగడిమైలారం, దుద్యాల మండల కేంద్రాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామసభల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్‌గౌడ్, తహసీల్దార్లు వెంకటేశ్, దానయ్య, డీటీ రవికుమార్, ఆర్ఐ రవిచారి, అధికారులు పాల్గొన్నారు.

**గ్యారెంటీ పథకాలకు..**

**ధారూరు :** గ్రామాల్లోని ప్రజలు అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా 6 గ్యారెంటీ పథకాలను అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మల్లేశం తెలిపారు. గురువారం మండలంలోని తరిగోపుల, మున్నూర్ సోమారం, నాగుసాన్‌పల్లి, ఎబ్బనూరు గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభల్లో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీవో షఫీ ఉల్లా, ఏపీవో సురేశ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఝా న్సీలక్ష్మి, ఏఈవో సంజీవ్ రాథోడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్: చిట్లపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీతో పాటు అధికారులు



బొంరాస్‌పేట : దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

## ఎకో టూరిజంగా అనంతగిరి గుట్ట

**213 ఎకరాల్లో తీర్చిదిద్దాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు**



సమావేశంలో మాట్లాడుతున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, జనవరి 4 : అనంతగిరి గుట్టను ఎకో టూరిజంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గురువారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి కొండల్లోని 213 ఎకరాలను పర్యాటకంగా తీర్చిదిద్దాలన్నారు. కాటేజీలు, రోడ్లు, పార్కింగ్, కన్వెన్షన్ సెంటర్, ట్రాకింగ్ పాయింట్, అడ్వెంచర్ టూరిజం వంటి అధునాత వసతులు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతగిరి పద్మనాభ స్వామి దేవస్థానం, సర్పన్‌పల్లి ప్రాజెక్టులనూ అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి అనంతగిరి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సమావేశంలో డీఎఫ్‌వో జ్ఞానేశ్వర్, టూరిజం అధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ చలమారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

కులకచర్ల, జనవరి 4 : అయోధ్యలోని శ్రీరామ మందిరంలో పూజలు నిర్వహించిన అక్షింతలను గురువారం హిందూ ఉత్సవ మండల కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు హనుమాన్ ఆలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రహ్లాద్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు గౌరవ వేతనం ఇవ్వాలి

పరిగి టౌన్, జనవరి 4 : తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి నెలకు రూ.5వేల గౌరవ వేతనం ఇవ్వాలని ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం పరిగిలో నిర్వహించిన నియోజకవర్గ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులతో పాటు 250 గజాల స్థలం కేటాయించాలని, వారి పిల్లలకు 10 శాతం రాయితీ ఇవ్వాలని, ఉద్యమ లక్ష్మి పేరిట నెలకు రూ.5 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, ఉద్యమకారులపై ఉన్న పోలీస్ కేసులను ఎత్తివేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు నాగేశ్వర్, ముజీబ్, విద్యాసాగర్, సత్యనారాయణ, నరహరి, మల్లయ్య, యాదగిరి, గోవింద్‌నాయక్, శంకర్, శ్రీనివాస్, అనిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ పార్కు పనుల అడ్డగింత

తాండూరు రూరల్, జనవరి 4 : నష్ట పరిహారం ఇవ్వలేదని, ఇండస్ట్రియల్ పార్కు పనులను ఆపేయాలంటూ కొంత మంది రైతులు అడ్డుకున్నారు. తాండూరు మండలం జినుగుర్తి సమీపంలోని 261 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు (పాలిషింగ్ యూనిట్) నిర్మాణం కోసం ప్రభుత్వం భూ కేటాయింపు చేసింది. గురువారం పార్కు పనులు చేసేందుకు జేసీబీతో భూమిలో రోడ్లు వేసేందుకు చదును చేస్తుండగా జినుగుర్తికి చెందిన కొంత మంది రైతులు అడ్డుకున్నారు. తమకు నష్ట పరిహారం రాలేదని, నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఏమైనా విషయాలుంటే తహసీల్దార్‌ను కలువాలని సదరు కాంట్రాక్టర్ రైతులకు సూచించినా వినలేదు. చేసేది లేక సదరు కాంట్రాక్టర్ పనులు ఆపేసి వెనుతిరిగారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

మర్పల్లి, జనవరి 4 : మండలంలోని కొత్లాపూర్‌లో బుధవారం రాత్రి దండు అంతయ్య (79), కల్‌ఖోడా అడివయ్య (78) గురువారం ఉదయం మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ చైర్మన్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి మృతుల అంత్యక్రియలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.10వేలు పంపారు. స్థానిక నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, వైద్యనాథ్, నగేశ్, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో..**

కులకచర్ల : మండలంలోని అంతారం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బోయిని లక్ష్మమ్మ అంత్యక్రియలకు గురువారం ముదిరాజ్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో రూ.6,400 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శివరాములు, ఉపాధ్యక్షుడు బచ్చన్న, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షులు మాసయ్య, మొగులయ్య, ఉపసర్పంచ్ గోపాల్, రాంచంద్రయ్య, బాలకిష్టయ్య, శంకర్ పాల్గొన్నారు.